## క్లుప్తంగా

### బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

వాంకిడి: మండల నూతన ఎంపీడీవోగా ప్రవీణ్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆసిఫా బాద్ ఎంపీడీవో శ్రీని వాస్ మండల ఇన్‌చా ర్జి ఎంపీడీవోగా కొనసాగుతుండగా ఆ స్థానంలో సిర్పూర్(యూ) మండలంలో విధులు నిర్వహించిన ప్రవీణ్‌కుమార్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఆయను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

### చక్రపరివర్తన్ దివస్‌కు రావాలని ఆహ్వానం

ఆసిఫాబాద్‌అర్బన్: ఈనెల 29న జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్షభూమి ఆవరణలో నిర్వహించే 68వ అశోక్‌ధామ చక్రపరివర్తన్ దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరు కావాలని శుక్రవారం జిల్లా కేంద్రంలో బీజేపీ సీనియర్ నాయకులు అరిగెల నాగేశ్వర్‌రావ్ కు నిర్వాహకులు ఆహ్వానం అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు అశోక్, సుధాకర్, జాడి రోహిదాస్, బాబురా వ్, జనార్దన్, న్యాయవాది పంఛదార దీపక్‌రా వ్, తదితరులు పాల్గొన్నారు.

### నాస్ పరీక్షలపై దృష్టి పెట్టాలి



విద్యార్థులను చదివిస్తున్న చంద్రశేఖర్

కెరమెరి: నేషనల్ అచీవ్‌మెంట్ టెస్ట్ (నాస్)పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని కెరమెరి కాంప్లెక్స్ హెచ్‌ఎం చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని కరంజీవాడ, జన్కాపూర్, శంక్‌గూడ, ఇంద్రానగర్, అంతాపూర్, పద్మావతి, ఏసాపూర్, నారాయణగూడ, భోలాపటార్, లేండిగూడ, కెలిబి ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ప్రతి ఒక్కరికీ చదవడం, రాయడం రావాలన్నారు. రూం టు రీడ్ కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహించాలన్నారు. స్టాక్, ఎండీఎం తదితర రికార్డులు నమోదు చేయాలన్నారు. రూం టు రీడ్ కోఆర్డినేరట్ రాజు, తదితరులు ఉన్నారు.

### యువత క్రీడల్లో రాణించాలి



వాలీబాల్ కిట్ అందజేస్తున్న సీఐ రమేశ్

చింతలమానెపల్లి: గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని కౌటాల సీఐ ముత్యం రమేశ్ అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా శనివారం చింతలమానెపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆయన యువకులకు వాలీ బాల్ కిట్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎంతో మంది పోలీసులు తమ విలువైన ప్రాణాలు కొల్పోయారని తెలిపారు. పోలీస్ అమరవీరుల తాగ్యాలను మర్చిపోవద్దన్నారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సై నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

### 'హామీల అమలులో కాంగ్రెస్ విఫలం'



రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఇచ్చోడ: కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి ఆరోపించారు. కేటీఆర్ దిష్టిబొమ్మ దహనానికి నిరసనగా శనివారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. కాంగ్రెస్‌కు రానున్న రోజుల్లో ప్రజ లే తగిన బుద్ధి చెబుతారన్నారు. మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు గాడ్గే సూభాష్, శ్రీకాంత్‌రెడ్డి, పాండురంగ్, రాథోడ్ ప్రవీణ్, జాహెద్, నర్వాడే రమేశ్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### గిరిజన యువతకు ఉచిత శిక్షణ

ఇచ్చోడ: గిరిజన యువతకు ఐటీడీఏ ఆధ్వర్యంలో హౌస్‌వైరింగ్, ప్లాబింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జేఆర్పీ ముకుంద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన యువతకు బెల్లంపెల్లి వైటీసీలో మూడునెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి పాసై, 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు శిక్షణ అర్హులన్నారు. ఈనెల 28 లోపు ఐటీడీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 94914 67896 సంప్రదించాలన్నారు.

# అసంపూర్తిగా కాంప్లెక్స్ నిర్మాణం



అసంపూర్తిగా ఉన్న కాంప్లెక్స్

- లక్షలాది రూపాయలు వృథా
- కన్నెత్తి చూడని అధికారులు
- ఇబ్బంది పడుతున్న వ్యాపారులు

బెజ్జూర్: ఆదాయ వనరులు లేక అనేక గ్రామ పంచాయతీల్లో ఇబ్బందిలు ఎదురవుతుంటే.. బెజ్జూర్ గ్రామ పంచాయతీలో మాత్రం పరిస్థితి దానికి విరుద్ధంగా ఉంది. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీకి దాదాపు 15 మడిగీల ఆదాయం నెలకు రూ.50 నుంచి రూ.60వేల వరకు వచ్చే అవకాశం ఉంది. అయినప్పటికీ అధికారులు వినియోగించుకునేందుకు ముందుకు రావడం లేదు.

**అసంపూర్తిగా నిర్మాణం..**

మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాల క్రితం కాంప్లెక్స్ నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ తీర్మానం చేసింది. 15 రూములతో కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి కొన్ని ఆటంకాల కారణంగా మధ్యలో నిలిపివేశారు. అప్పటి నుంచి అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అవి పూర్తి చేస్తే దాదాపు నెలకు లక్ష రూపాయల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉన్నా.. ఎవరూ పట్టించుకో లేదు.

**స్లాబ్ లెవల్ వరకే..**

కాంప్లెక్స్ నిర్మాణం స్లాబ్ లెవల్ వరకు మాత్రమే జరిగింది. పూర్తిస్థాయి నిర్మాణం చేపట్టకపోవడంతో దాదాపు రూ.50 లక్షలు దానిపై పెట్టుబడి పెట్టి వృథా చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేసి వ్యాపారులకు అద్దెకు ఇస్తే గ్రామపంచాయతీకి ఆదాయం పెరగడంతో పాటు భూములు సైతం ఆక్రమణకు గురికాకుండా ఉంటాయి. ఇదిలా ఉండగా గ్రామపంచాయతీ నిధులతో పాటు ప్రైవేట్ వ్యక్తులకు మడిగీలు ఇస్తామని చెప్పి డబ్బులు తీసుకొని దాని నిర్మాణానికి ఉపయోగించారనే ఆరోపణల నేపథ్యంలో గతంలో మండలానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో నిర్మాణాన్ని నిలుపుదల చేశారని సమాచారం. ఈ విషయంపై పంచాయతీరాజ్ జిల్లా అధికారి భిక్షపతి గౌడ్‌ను వివరణ కోరగా నిధులు సమకూర్చుకొని పనులు ప్రారంభిస్తామన్నారు.

### గదులు పూర్తి చేయాలి..



గ్రామపంచాయతీ ద్వారా కాంప్లెక్స్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి. మడిగేలు లేకపోవడంతో వ్యాపారులు డేరాలు వేసి కూరగాయలు విక్రయించుకోవాల్సి వస్తోంది. అసంపూర్తిగా ఉన్న కాంప్లెక్స్‌ను పూర్తి చేసి గదులు అద్దెకు ఇవ్వాలి.

– మల్లక్క, కూరగాయల వ్యాపారి, బెజ్జూర్

# కనకరాజు మరణం తీరని లోటు



పూలమాల వేస్తున్న సీపీఎం నాయకులు



నివాళులర్పిస్తున్న నాయకులు

కెరమెరి: పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజు మరణం ఆదివాసీ సమాజానికి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్ అన్నారు. జైనూర్ మండలంలోని మార్లావాయిలో శనివారం నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొని రాజు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదివాసీ సంస్కృతి పరిరక్షణకు గుస్సాడీ రాజు విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఆయన మరణంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా దిగ్భ్రాంతిలో ఉందన్నారు. నాయకులు రాజేందర్, మాలాశ్రీ, రాజు, టీకానంద్ ఉన్నారు.

**గిరిజన సంస్కృతి పరిరక్షకుడిని కోల్పోయాం**

దేశం గొప్ప గిరిజన సంస్కృతి పరిరక్షకుడిని కోల్పోయిందని సమగ్ర శిక్ష రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్ అన్నారు. శనివారం జైనూర్ మండలంలోని మార్లావాయి గ్రామంలో నిర్వహించిన కనకరాజు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుస్సాడీ నృత్యానికే వన్నె తెచ్చి పేరు ప్రఖ్యాతులు గాంచిన ప్రజ్ఞాశాల లేకపోవడాన్ని ఊహించుకోలేమన్నారు. నాయకులు వినోద్, దేవ్‌దాస్, శంకర్, అఖిల్, ఇంద్రు, వైద్యనాథ్, సుభాష్ ఉన్నారు.

ఆసిఫాబాద్‌అర్బన్: పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రపంచ వేదికలపై చాటిచెప్పిన కనకరాజ మృతి ఆదివాసీ సమాజానికి తీరని లోటని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు మాలశ్రీ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు శ్రీనివాస్, టీకానంద్, దుర్గం దినకర్, రాజు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు



ప్రొసిడింగ్ కాపీ అందజేస్తున్న ఎమ్మెల్సీ

సిర్పూర్(టి): మండలంలోని చింతకుంట గ్రామంలోని సేవాలాల్ మహరాజ్ ఆలయ ప్రాంగణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శనివారం ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ. 5 లక్షల మంజూరు పత్రాన్ని గ్రామస్తులకు అందజేశారు. గ్రామంలోని సేవాలాల్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్సీ నిధుల ద్వారా మంజూరు చేసిన ప్రొసిడింగ్‌ను అందజేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడాం గణపతి, మాజీ ఎంపీపీ ఈర్ల సత్యనారాయణ, మంగిలాల్, ఎల్ములే కిశోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన రవాణే లక్ష్యం



మొగడ్‌దగడ్ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

- ఎమ్మెల్సీ దండె విఠల్

కౌటాల: గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కౌటాల– తుమ్మిడిహెట్టి రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా గ్రామీణ ప్రాంత రోడ్లు గుంతమయంగా ఉండడంతో రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. సిర్పూర్ నియోజకవర్గానికి ఎస్డీఎఫ్ పథకం కింద రూ. 1.50 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సకాలంలో మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. జెడ్పీ మాజీ చైర్మన్ సిడాం గణపతి, టీపీసీసీ సభ్యులు అర్షద్ హుస్సేన్, మాజీ ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్, ఉమా మహేశ్, తిరుపతి, రవీందర్‌గౌడ్, గట్టయ్య పాల్గొన్నారు.

**మరమ్మతులు ప్రారంభం..**

చింతలమానెపల్లి: చింతలమానెపల్లి మండలంలోని కర్జెల్లి నుంచి గూడెం రోడ్డుకు మరమ్మతుల పనులను శనివారం ఎమ్మెల్సీ దండె విఠల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లడ్ డ్యామేజ్‌లో దెబ్బతిన్న రహదారుల మరమ్మతుల కోసం జిల్లాకు ప్రభుత్వం రూ. 3 కోట్లు కేటాయించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమం కోసం పెద్దపీట వేస్తుందన్నారు. కాంట్రాక్టర్ సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, రాచకొండ శ్రీవర్ధన్, ఉమా మహేశ్, నారాయణ, సురేశ్, జలపతి, గణేశ్ పాల్గొన్నారు.

# నేషనల్ హైవేపై రాంగ్‌రూట్..!

- అధ్వానంగా గుండి రోడ్డు
- రాంగ్‌రూట్‌ల్లో హైవేపైకి వస్తున్న వాహనదారులు
- చర్యలు చేపట్టని అధికారులు



హైవే రోడ్డుపై రాంగ్‌రూట్‌లో వెళ్తున్న వాహనం

ఆసిఫాబాద్‌అర్బన్: జాతీయ రహదారి నుంచి జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే ప్రవేశదారి వద్ద వాహనదారులు పరేషాన్ అవుతున్నారు. కారణం ఏమిటంటే పట్టణం నుంచి జాతీయ రహదారిపైకి వెళ్లాలంటే గుండి రహదారి అధ్వానంగా ఉండడమే కారణం. దీంతో వాహనదారులు రాంగ్‌రూట్ గుండా జాతీయ రహదారిపైకి వస్తున్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. తొందరగా ఇంటికి చేరుకోవాలనే ఆలోచనతో ప్రమాదాలు కారణం అవుతుంది. ప్రస్తుతం జాతీయ రహదారి నుంచి జిల్లా కేంద్రంలోకి ప్రవేశించే రహదారి వద్ద ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియడం జరగడం లేదు. రహదారిపై డివైడర్లు ఏర్పాటు చేసినా.. రాంగ్‌రూట్‌లో వెళ్తున్నారు.

**డివైడర్లు పెట్టినా..**

జాతీయ రహదారి నుంచి జిల్లా కేంద్రంలోకి మంచిర్యాల వైపు నుంచి ప్రవేశ ద్వారం వద్ద అధికారులు సిమెంటు డివైడర్లు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఇసుక ట్రాక్టర్‌ల డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు రాంగ్ రూట్‌లో వెళ్తున్నారు. ఆదర్శ పాఠశాల ఎదురుగా రోడ్డు దాటుతున్నారు. పోలీసులు అడ్డు పెట్టినా వాహనదారులు ఆగేలా కనిపించడం లేదు.

**అధ్వానంగా రహదారి..**

హైవే రహదారి పూర్తయిన తరువాత గత జనవరి నెల వరకు జిల్లా కేంద్రం చివరన హైవే రహదారి కలిసే విధంగా రహదారిపై కటింగ్ ఏర్పాటు చేశారు. అయితే జనవరి 21న ఒక కంటైనర్ ఢీకొని తల్లి కొడుకు మృతి చెందడం, భారీ ప్రమాదాలు జరుగుతుండడంతో అక్కడ మూసివేసి జిల్లా కేంద్రం నుంచి వెళ్లే వాహనాలను గుండి రహదారి మీదుగా హైవేపైకి వెళ్లడానికి నిర్ణయించారు. ప్రధాన రహదారి నుంచి గుండి గ్రామ అండర్‌పాస్ వరకు రహదారి అధ్వానంగా ఉండడంతో వాహనదారులు రోడ్డుపై వెళ్లడానికి ఇష్టపడడం లేదు. దీంతో నేరుగా రాంగ్ రూట్‌లో వెళ్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుండి రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

### రోడ్డు బాగుచేయాలి

హైవే రోడ్డుపైకి వెళ్లే వాహనాలు రాంగ్ రూట్‌లో వెళ్తున్నాయి. ముఖ్యంగా వర్షాకాలం గుండి రహదారిపై వెళ్లాలంటే నరకం కనిపిస్తుంది. ఎండాకాలం, చలికాలంలో దుమ్ము, దూళితో పరిసర ప్రాంతంలో నివసించే ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయి.అధికారులు రోడ్డును బాగు చేయాలి.

– రాంపల్లి సత్యనారాయణ

### చర్యలు తీసుకుంటాం

జిల్లా కేంద్రం నుంచి హైవేపైకి వెళ్లే వాహనదారులు తప్పనిసరిగా గుండి అండర్‌పాస్ కింది నుంచి వెళ్లాలి. రాంగ్ రూట్‌లో వెళ్తున్న వాహనాలను గుర్తించడానికి ప్రస్తుత అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద ప్రత్యేక చెక్ పాయింట్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. వాహనదారులు రోడ్డు నిబంధనలను తప్పకుండా పాటించాలి. నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం.

– బుద్దె రవీందర్, సీఐ

# భక్తిశ్రద్ధలతో వర్షవాస్



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

సిర్పూర్(టి): ఆశడ పౌర్ణమి నుంచి అశ్విని పౌర్ణమి వరకు మూడు నెలల పాటు నిర్వహించిన వర్షవాస్ కార్యక్రమం సమాప్తి కార్యక్రమాన్ని శనివారం బౌద్ధ సమాజ్ సంఘ్ మండల శాఖ, మండల అంబేద్కర్ సంఘంల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బౌద్ధ విహార్, అంబేద్కర్ భవన్‌లో మూడు నెలల పాటు నిర్వహిస్తున్న వర్షవాస్ కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక బస్టాండ్ చౌరస్తాలో పంచశీల జెండా ఆవిష్కరించి, అంబేద్కర్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బౌద్ధ సమాజ్ సంఘ్ మండల శాఖ నాయకులు, నగ్రాడె రాజు, నాందేవ్, దుర్గం విక్రమ్, ప్రభాకర్, దుర్గం తులసీరాం, దుర్గం తిరుపతి, సోగల రమేశ్, దేవిదాస్, వసంత్ రావ్ పాల్గొన్నారు.

### ఘనంగా ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

కాగజ్‌నగర్ రూరల్: ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ ది నోత్సవ వేడుకలను శనివారం పట్టణంలోని విద్యుత్‌శాఖ డివిజన్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం (327) జిల్లా కార్యదర్శి ఎమ్మాజీ సంతోశ్ కుమార్ మాట్లాడుతూ.. సంఘం ఏర్పాటు చేసి 70 వసంతా లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఐఎన్‌టీయూసీ జెండా ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ శ్రీనివాస్, కంపెనీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ, రాష్టకార్యవర్గ సభ్యురాలు శ్రీదేవి, ప్రవీణ్, ప్రదీప్, రాంచందర్, బుచ్చిబాబు, నర్సింగరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈవో హన్మంతు

కౌటాల: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఈవో గావుడే హన్మంతు అన్నారు. శనివారం కౌటాల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యనందించాలన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గణపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లింగాపూర్: విద్యతో పాటు నాణ్యమైన భోజ నం అందించాలని లింగాపూర్ మండల వి ద్యాధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం లింగాపూర్ మండల కేంద్రంలో గల కస్తూ రిబా బాలికల పాఠశాలను ఆకస్మికంగా తని ఖీ చేశారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. మెనూ ప్రకారం ప్రతీ రోజు నాణ్య మైన భోజనం పెట్టాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు.

# వాగుపై తాత్కాలిక వంతెన నిర్మాణం

కెరమెరి: మండలంలోని అనార్‌పల్లి వాగుపై సేవాలాల్ సేన నాయకులు శనివారం తాత్కాలిక వంతెన నిర్మించారు. తమ సొంత ఖర్చుతో జేసీబీ ద్వారా మట్టి, మొరం పోశారు. వాగు అవతల సుమారు 10 గ్రామాలకు చెందిన ప్రజలు ఉంటారు. వర్షాకాలంలో ప్రతీ ఏడాది రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. వాగు పొంగి పొర్లడంతో రాకపోకలు నిలిచిపోతాయి. దీంతో తాత్కాలిక వంతెన నిర్మించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్‌లాల్ తెలిపారు. ఆయన వెంట నాయకులు రాథోడ్ రమేశ్, యూనూస్, గోవింద్‌రావు, ధర్మ ఉన్నారు.



కొనసాగుతున్న తాత్కాలిక వంతెన పనులు

# విద్యార్థిని ఆచూకీ లభ్యం

కాగజ్‌నగర్ రూరల్: కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల, కళాశాలలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని గత గురువారం అదృశ్యం కాగా, శనివారం ఆచూకీ లభ్యమైనట్లు ఆర్‌సీవో గోపిచంద్ తెలిపారు. విద్యార్థిని అదృశ్యంపై పాఠశాల, కళాశాల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థిని ప్రవర్తన తీరును తోటి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి ఆచూకీ ఆదిలాబాద్ పోలీసులకు లభించడంతో వారు ఆర్‌సీవోకు సమాచారం ఇచ్చారు. మూడు రోజులుగా ఆందోళనలో ఉన్న కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని ఆచూకీతో ఊపిరి పీల్చుకున్నారు.

# పేకాట స్థావరంపై దాడులు



పోలీసుల అదుపులో రెండు బైక్‌లు, ఇద్దరు యువకులు

బెజ్జూర్: మండలంలోని సలుగుపల్లి గ్రామ సమీపంలోని అటవీప్రాంతంలో శుక్రవా రం రాత్రి పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం రాడంతో టాస్క్‌ఫోర్స్ సీఐ రాణ ప్రతాప్, ఎస్సై వెంకటేశ్‌ల ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. ఈదాడిలో రూ. 5200 నగదు, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 16 మందిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.